వార్త 22/6/17

# గీతంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



యోగా చేస్తున్న గీతం అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది

ఏయూ క్యాంపస్, జూన్ 21, ప్రభాతవార్త

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బుధవారం గీతం విశ్వవిద్యాలయంలో వందలాది మంది విద్యార్థులు, అధ్యాపకులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. గీతం విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వలంటీర్ల, ఎన్‌సిసి కేడెట్లు, విద్యార్థులతో పాటు భీమిలి సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినిలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వర్సిటీలోని గాంధియన్ స్టడీస్ యోగా శిక్షకులు డాక్టర్ ఝాన్సీ హాజరై వివిధ యోగా ప్రక్రియలపై అవగాహన కలిగించటంతో పాటు విద్యార్థులతో, అధ్యాపకులతో యోగాసనాలు చేయించారు. గీతం ప్రొ వీసీ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ శరీరాన్ని, మనస్సును అదుపులో ఉంచడానికి యోగా ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులలో ఏకాగ్రత పెరగడటానికి యోగా ఉత్తమ ప్రక్రియ అన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.పోతరాజు, టెక్నాలజీ ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, విద్యార్థి వ్యవహారాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరభద్రం, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ స్వామి, ఎన్‌సిసి మహిళా విభాగం అధికారి డాక్టర్ పరిమళా వేణు, డాక్టర్ బి.నళిని, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఇన్‌చార్జ్ డైరక్టర్ కె.రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర జ్యోతి 22/6/17

## గీతంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**సాగర్‌నగర్:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బుధవారం గీతం విశ్వవిద్యాలయంలో వందలాది మంది విద్యార్థులు, అధ్యాపకులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు.గీతం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, ఎన్‌సీసీ కేడెట్లు, విద్యార్థులతో పాటు భీమిలి సాంఘిక సంక్షేమశాఖ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినులు పాల్గొన్నారు. విశ్వవిద్యాలయంలోని కోడి రామ్మూర్తి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన యోగా దినోత్సవంలో గీతం స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ యోగా శిక్షకురాలు డాక్టర్ ఝాన్సీ యోగా ప్రక్రియలపై అవగాహన కలిగించటంతో పాటు విద్యార్థులతో, అధ్యాపకులతో యోగసనాలను చేయించారు. గీతం ప్రొవైస్-చాన్సలర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ఎం.పోతరాజు తదితరులు పాల్గొన్నారు.

రుషికొండ గాయత్రి విద్యా పరిషత్‌లో నిర్వహించిన యోగా దినోత్సవంలో సెక్రటరీ, కరస్పాండెంట్ డి.దక్షిణామూర్తి యోగాపై ప్రసంగించారు. యోగా గురువు వేదాంత సత్యనారాయణ యోగాలో మెలకువలపై విద్యార్థులకు అవగాహన కలించారు.